www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక





# వనపర్తిలో సీఎం సోదరుడి సందడి

## స్నేహితులను, శ్రేయోభిలాషులను ఆప్యాయంగా పలకరించిన తిరుపతిరెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి సోమవారం సంక్రాంతి పండగ జరుపుకునేందుకు కొత్తకోటకు వచ్చారు. చిన్నప్పటి నుంచి వనపర్తి పెరిగిన ప్రాంతం కావడంతో ఆ అభిమానంతోనే వనపర్తికి వచ్చిన తిరుపతిరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీరంగాపురంలోని శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకుని శ్రీ రంగనాయక గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ, అర్చకులు తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. స్వామివారి పుష్పాహారం అలంకరించి

మిగతా 2లో..







## ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గౌడ్

2లో..



## ప్రియాంక గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ యశస్వినిరెడ్డి

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:

కాంగ్రెస్ అధినేత ప్రియాంక గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రశంసిస్తూ, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఢిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రియాంక గాంధీ జన్మదిన శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వయనాడ్‌లో భారీ మెజారిటీతో ఎంపీగా ఎన్నికైనందుకు వారిని అభినందించారు. ఎన్నికల సమయంలో పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చారని.వారు మరోసారి పాలకుర్తి నియోజకవర్గాన్ని సందర్శించాలని అభివృద్ధి పనులను పరిశీలించాలని కోరారు.

# వనపర్తిలో సీఎం సోదరుడి సందడి



(మొదటిపేజీ తరువాయి..)

శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కొత్తకోటలోని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి నివాసంలో వదిలి వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో గోనూరు యాదగిరి స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను తిలకించారు. అనంతరం రాజనగరం రామకృష్ణేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

**పెరిగిన ప్రాంతంపై తగ్గని మమకారం..**

సీఎం సోదరుడు అయినప్పటికీ పెరిగిన ప్రాంతం పై మమకారం తగ్గకపోవడంతో వనపర్తి లో గడిపేందుకు రావడం పట్ల తిరుపతిరెడ్డి స్నేహితులు, శ్రేయోభిలాషులు, రేవంతు స్నేహితులు అందరూ పెద్ద సంఖ్యలో ఆయనను కలిసేందుకు వచ్చారు. అందరితో కలవిడిగా మాట్లాడుతూ అలనాటి మధుర జ్ఞాపకాలను, చిలిపి సంభాషణలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా, ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే పలువురు ఆయనతో ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాసగౌడ్, తిరుపతి రెడ్డి చిన్ననాటి మిత్రుడు రమేష్ చంద్ర, సురేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, ఎలక్ట్రికల్ వెంకట్, యాపర్ల రామ్ రెడ్డి, సతీష్ యాదవ్, శ్రీహరి రాజు, గోనూరు రాజు తదితరులు పాల్గొన్నారు.







## ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గౌడ్

- కనువిందు చేస్తున్న దేశీయ, విదేశీ కైట్స్
- తీపి రుచులను ఆస్వాదిస్తున్న స్వీట్ లవర్స్
- ఆకట్టున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్/కంటోన్మెంట్-జనవరి 13:**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర రోడ్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో కలిసి, మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రాంభించారు. తెలుగు ప్రజలందరికీ మంత్రులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కైట్ ఫెస్టివల్ 16 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్లు, వివిధ రాష్ట్రాల నుంచి 60 మంది కైట్ ఫ్లయర్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డా.వెన్నెల గద్దర్, రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్. డి.సోలంకి, క్లిక్, కన్వీనర్ లిబి బెంజిమన్, దేశీయ, అంతర్జాతీయ క్లైట్ ప్లయర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







## మందా జగన్నాథం మరణం సమాజానికి తీరని లోటు

- భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి జూపల్లి, మంద కృష్ణ మాదిగ, పొన్నం, ప్రజా ప్రతినిధులు

**ఫోకస్ న్యూస్, హైదరాబాదు/కంటోన్మెంట్-జనవరి 13:** మాజీ ఎంపీ మందా జగన్నాథం భౌతికకాయానికి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, రాజయ్య, మధుయాస్కి గౌడ్, సంపత్ కుమార్, ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని చంపాపేటలోని మందా జగన్నాథం నివాసంలో ఆయన పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను బారు ఓదార్చి, ధైర్యం చెప్పారు. జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... తన సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఆయన మరణం తీరని లోటని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వాసిగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంటులో చట్టం చేయాలని ఎంతో కృషి చేశారని, ఢిల్లీలోని ఆయన నివాసాన్ని ఎమ్మార్పీఎస్ కార్యాలయంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా నేతలు అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# 15 నుంచి ఉమామహేశ్వర దివ్య క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 13**

నాగర్ కర్నూలు జిల్లాల్లో ప్రముఖ దైవ క్షేత్రముగా పేరుగాంచిన ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుండి 22 వరకు కొనసాగుతున్నాయి ఉమామహేశ్వర క్షేత్రము ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి శ్రీశైలం వెళ్లే దారిలో అచ్చంపేట పట్టణమునకు 12 కిలో మీటర్ల దూరము మరియు రంగాపూర్ గ్రామ మునకు ఐదు కిలోమీటర్ల దూరము మంగళూరు గ్రామమునకు పది కిలోమీటర్ల దూరంలో పకృతి రమణీయమైన నల్లమల్ల కొండల్లో 5అడుగుల ఎత్తున గల శ్రీశైల ఉత్తర దురారముగా పేరుగాంచిన ఉమామహేశ్వర స్వామి దేవస్థానము గలదు. తుమ్మెద మామిడి చెట్టు కింద ఉమామహేశ్వరుడు కొలువుదీరి భక్తులకు దర్శనమిస్తున్నాడు ప్రతి ఏటా సంక్రాంతి మరసటి రోజున ఉమామహేశ్వర దైవ క్షేత్రంలో కొండ దిగువన ఉన్న భోగ మహేశ్వరంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణము కన్నుల పండుగగా జరుగుతూది ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం నుండి నలుమూలల నుంచి అందరూ అలంకరించిన ప్రవలను ఉమామహేశ్వర క్షేత్రానికి తీసుకురావడం అదేవిధంగా రాష్ట్రము నలుమూలల నుంచి కాక ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అత్యధికంగా తరలి వస్తుంటారు. ఉమామహేశ్వర ధర్మకర్తల మండలి చైర్మన్ బేరం మాధవరెడ్డి దేవస్థాన కార్యనిర్వాణ అధికారి శ్రీనివాసులు ప్రత్యేక ప్రత్యేక చొరవ తీసు కొని భక్తుల తాకడికి అనుగుణంగా అన్ని ఏర్పాట ్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలు నిధులతో ఆలయ ప్రాంగణంలో సిద్ధలా వ్యవస్థలో ఉన్న పురాణస్థ ఆలయాలను పునర్మాణము చేసి ఈ ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులకు కూడా హాజరవుతున్నారని తెలుస్తున్నది.

**దేవస్థానం పురాణ ప్రసిద్ధి**

జ్యోతిర్లింగములో ఆయన ఒకటైన శ్రీశైల క్షేత్రమునకు ఉత్తర ద్వారముగా శ్రీ ఉమామహే శ్వర స్వామి దేవస్థానము ప్రసిద్ధిగాంచింది. ఈ స్థలము ప్రకారము శ్రీరాముడు రావణాసులు వారదానంతరము శ్రీశైల ప్రదక్షిణము ఈ క్షేత్రము నుండే ప్రారంభించినట్లు శ్రీశైల పురాణాలు చెబుతుంది. కాకతీయుల కాలంలో ఈ ఉమామహేశ్వర దైవ క్షేత్రము నిర్మాణం జరిగి నెట్లో అక్కడి శాసనాలు తెలియజేస్తున్నాయి మహా వైభవంగా ఉన్నట్లు పండితరాధ్య చరిత్ర వలన తెలుసుకున్నది పండితారాధ్యని శశివోడు దోనయ్య ఈ దారిలో శ్రీశైలంనకు వెళ్లినట్లు అప్పటి ఉమామహేశ్వర ఒక పూరము అంటే ఒక గ్రామముగా ఉన్నట్టు అప్పటి శిలా చేస్తానమునకు బట్టి తెలిసి ఉన్నది. గణపతి దేవుడు రాజ్యం పరిపాలించినప్పుడు క్రీస్తుశకం 1235వ సంవత్సరమున భీమా చోడుడు శ్రీ పర్వతం ద్వారా శ్రేష్ట శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి అంగరంగ భోగాలకై అంకమ పల్లె గ్రామ దానము చేసి శాసనము చెక్కించినారు. గణపతి దేవుకా లంలో అమ్రాబాద్ ప్రాంతాన్ని చెరుకు బోలయ రెడ్డి అనే అమరనాయుడు పాలించాడు ఆయన బండాగార అధ్యక్షులు కారణం రామయ్య ఉమామహేశ్వరునికి పెళ్లి మేడ కట్టించి ఒక పేరు కూడా చేయించేయాడని అక్కడే ఆధారాలను బట్టి చేయుచున్నది. కానీ ఈనాడు అవి శీతలమైనవి. పార్వతి దేవి శివుడే భర్తగా లభించాలని అక్కడ తపస్సు చేయగా మహేశ్వరుడు ప్రత్యక్షమై వరమిచ్చిన ప్రదేశం అందువలనే ఈ క్షేత్రాన్ని ఉమామహేశ్వర మని నామకరణము సిద్ధించింది.

**భోగమహేశ్వరం చరిత్ర**

ఉమామహేశ్వరము కొండ క్రింద స్థలాన్ని భోగ మహేశ్వరమని పేరు పూర్వం యాత్రికుల ంతా పైకి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని తిరిగి కిందికి వచ్చి అక్కడనే వంటలు చేసుకునేవారు. అప్పుడు అక్కడ ఒక గ్రామము కూడా ఉన్నది కానీ ఈనాడు అరుణ్యం తప్ప



ఊరు కనరాదు. క్రీస్తు శకం 1280లో కరణం రామయ్య అక్కడ భోగ మహేశ్వరంలో కాకతీయ రుద్రమదేవి పేర చల మర్తి గుండ రుద్రేశ్వర ప్రతిష్ట చేయించినారు. అప్పు డైన భార్యలు మల్లసాని అమరనాథ దేవర, చెన్న సోమనాథ దేవర చేన్న మల్లనాద, సోమేశ్వర దేవరాల పేర్లు ఐదు అడుగులు కట్టించి లింగ ప్రతిష్ట చేయించినాడు ఏ ఐదు లింగాలు ఒకే ఆవ రణములో ఉన్నవి కనుక వీటికి పంచలి ంగాలు అనే పేరు ప్రస్తుతము ఈ దేవాలయమును అచ్చం పేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బిరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్నది.

**ఉమామహేశ్వర దేవస్థానం స్థల మహిమ**

ఈ క్షేత్రము నందు 11 తీర్థములు గలవు ఈ కారణము చేత మహాక్షేత్రముగా పేరు ప్రఖ్యాతలు గాంచినది. శ్రీ ఉమామహేశ్వర స్వామి తుమ్మెద మామిడి చెట్టు కింద కొలువుదీరి వచ్చిన భక్తులకు దర్శమిస్తున్నాడు అక్కడ 11 తీర్థములో ప్రాముఖ్యమైన రుద్రధార బస్మధార గౌరీధార పాపనాశము మొదలగునవి ఇవన్నీ నిరంతరం పారు జలధా రాలు ప్రతి భక్తుడు ముందుగా పాప నాశనముకు వెళ్లి స్థానమాచరించడంచో సకల పాపమునకు దోషములు రోగ బాధల నుండి విముక్తి పందు దురు కనుక ఈ తీర్థమును పాపనాశము అని వ్యవహరించుచున్నారు. శ్రీశైలము వెళ్లే ప్రతి భక్తు డు గాని యాత్రికులు గానీ ఇక్కడకు వచ్చే స్థాన మాచరించి తమ చేసిన పాపములను హరిం చుకొని శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించి జన్మంతరించుకొని వెళుచున్నారు అలాగే శ్రీశైల యాత్రను సంపూర్ణము గావించుకొంచుచున్నారు.

**గతంలో ఆలయ దైవ క్షేత్రభివృద్ధి**

రంగాపూర్ గ్రామ వాస్తవ్యులు కీర్తి శకం మర్యాద గోపాలరెడ్డి ఆధ్వర్యంలో వారి యొక్క నిరంతరం కృషి వల్ల గతంలో శిఖలా వ్యవస్థలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర దేవాలయమునకు దివ్య సుందర క్షేత్రముగా తెలిసిదినారు. 1954 నుండి మరణమనంత వరకు దేవస్థానమునకు వారి సాయశక్తుల ఎనలేని సేవలను అందించినారు. అదేవిధంగా ఇప్పటి కాలంలో కూడా అభివృద్ధి పనులలో భాగంగా 2019లో కొత్తగా మూడు రూములు ఒక షెడ్డు పూర్తి అయినవి దానితోపాటు ప్రస్తుత పాలకమండలి ఆధ్వర్యంలో 2024 సంవత్సరంలో నూతనముగా పంచలింగాల గుడి ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణము చేయుచున్నారు.

**బ్రహ్మోత్సవాల వివరాలు**

జనవరి మాసంలో 14 న అయ్యప్ప పూజతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టుతున్నారు 15 నా రాత్రి ప్రభా ఉత్సాహము 16 తెల్లవారుజామున కళ్యాణ ఉత్సవ ఘట్టము ముగిసిన తరువాతనే భక్తుల రద్దీ ప్రారంభమవుతుంది వారం రోజుల పాటు ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు.౹ 15న అంకురార్పణ ధ్వజ ఆవరణ అగ్ని ప్రతిష్ట బలిహరణ నిరంజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాదం వినియోగం రాత్రి రెండు గంటలకు ప్రభా ఉత్సవాలు కొండపై నుంచి స్వామి వారి మంగళ వాయిద్యాలతో పల్లకి సేవలో దిగువన ఉన్న భోగామహేశ్వర కళ్యాణ మండపానికి తీసుకువస్తారు ౹ 16 నా తెల్లవారుజామున ఉమామహేశ్వర కళ్యాణ స్థానిక నిర్వహిస్తారు ఉదయం 6 గంటల నుండి ఆలయంలో గాయంత పూజలు వాస్తు పూజ వాసు హెూమం రుద్రాభిషేకం రుద్ర హెూమం నిత్య బలిహరణ నిరంజన మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ౹ 17న ఉదయం 9 గంటలకు పాత్ర రావు పాసనా బలిహరణం మంత్రపుష్పం సభ పూజ బలిహరణ నిరంజన పుష్పం పూజ నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు సాయమవుపాసన సదస్సు సభ పూజ బలిహరణ నిరంజన అశ్వము సేవా తంత్రము పుష్ప పూజలు నిర్వహిస్తారు. ౹ 18న గ్యావెటంత పూజలు అమ్మవారి అభిషేకం శాస్త్ర నామార్చన కుంకమర్చిన రుద్రభిషేకం రుద్ర హెూమం శ్రీ సూక్తి దుర్గ సుత్తి హెూమము నంది వాహన సేవ ముర్గయాత్ర వినోద పుష్పము నిరంజన మంత్రం పుష్పం పూజలు నిర్వహిస్తారు. ౹ 19న వ్యవస్థ పూజా రుద్ర అభిషేకం రుద్ర హెూమము అవహిత దేవత హెూమము మూర్తి హెూమము శేష హెూమము పూర్ణహుతి సాయంత్రం వసంతోత్సవము ధ్వజ రోహణం శేష వాహనం సేవ త్రిశూల స్థానం పుష్పవోత్సవం ఏకాంత సేవ మహాదసి రచనం పండిత సంస్కారం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు రోజు ఈ కార్యక్రమాలే నిర్వహిస్తామని ప్రతిరోజు పాపనాశ గుండము వద్ద ఉత్తరాన పుణ్యకాల స్థానం నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు**

ఉమామహేశ్వర చేత్రానికి అచ్చంపేట నుండి ప్రత్యేక 18 బస్సులను నడుపుతున్నట్టు అచ్చంపేట నుండి రంగాపూర్ వరకు నాలుగు రంగాపూర్ నుండి భోగా మహేశ్వరం వరకు కొండపైకి 12 బస్సులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు అచ్చంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గా ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి కూడా ఉమామహేశ్వర దేవస్థానానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు సమాచారం. ఏ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 170 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు.

**బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నాం పాలకమండలి చైర్మన్ బీరం మాధవరెడ్డి**




ఈనెల 15 నుండి 22 వరకు జరిగే శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో వసతులు ఏర్పాటు చేస్తున్నామని మరియు భక్తులకు రవాణా సౌకర్య ముతో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం : ఏవో శ్రీనివాసులు**



శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాటు చేశామని ఏ బ్రహ్మోత్సవాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అందుకోసం వచ్చే భక్తులకు ఆలయ సిబ్బంది సోమనయంతో పనిచేసే వారికి సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు



# భోగభాగ్యాలనిచ్చే భోగి పండుగ

**బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 13:**

కష్టాలను బాధలను అగ్నిదేవుడికి ఆహుతి చేస్తూ, సంక్రాంతి నుండి సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలని ప్రజలు విశ్వసిస్తారని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. భోగి పండుగ సందర్భంగా న్యూ సిటీ కాలనిలో కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి జంపన ప్రతాప్ భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... భోగి పండుగ భోగ భాగ్యాలను ఇచ్చే పండుగ అని సంవత్సరం మొత్తం ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యా లతో ఉండాలని కోరారు. ప్రజలందరికి భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బాబురావు, ప్రసాద్, రామిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# పందెం రాయుళ్లపై కేసు నమోదు

**-ఎస్సై యుగంధర్ రెడ్డి**

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామ శివారులో పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివిధ గ్రామాల నుంచి పందెం రాయుళ్లు పందెం కోళ్ళతో మద్దిగట్ల శివారుకు చేరుకొని బెట్టింగులు పెడుతూ ఆడుతుండగా సమాచారం అందుకున్న ఎస్సై యుగంధర్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి 13 మంది పందెం రాయులను అదుపులోకి తీసుకోవడంతో పాటు 6 కోళ్లు,5 బైకులు, 9 సెల్ ఫోన్లు, 20,600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 13**



పెద్దవంగర మండల ప్రజలకు, రామచంద్రు తండా వాసులకు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాటోత్ వెంకన్న సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సమృద్ధి, సంతోషాలకు ప్రతీక ఈ పండుగ అని, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు రావాలని ప్రార్థించారు. మన సాంస్కృతిక వారసత్వంలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉన్న ఈ పండుగలను అపారమైన ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని తెలిపారు.

# గోనే శంకర్ గురుస్వామి అయ్యప్ప ఆభరణాల ఊరేగింపులో పెద్ద ఎత్తున పాల్గొనాలి

### నేటి అయ్యప్పఆభరణాల ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తునపాల్గొనాలి శ్రీ అయ్యప్ప సేవ సమితి పెద్దలు గోనె శంకర్ గురుస్వామి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట టౌన్) జనవరి :13

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం నుండి కీర్తిశేషులు బిఎన్ నరసింహారావు గురు స్వామి ఆశీస్సులతో ఆభరణాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించు ఈ ధార్మిక కార్యక్రమంలో చుట్టుముట్టు మండల గ్రామాల అయ్యప్పస్వాములు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని



అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని శ్రీ అయ్యప్ప సేవా సమితి పెద్దలు గోనె శంకర్ గురు స్వామి ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మంగళవారం నాడు స్థానిక సంగమేశ్వర మందిరంలో పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకర్రావు. నారాయణ రావుల నేతృత్వంలో ఆలయంలో ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి. 108 రోజులు మాలధారావు స్వాములు పెట్టేతులై ఆటపాటలతో అయ్యప్ప శరణు ఘోషల మధ్య ఊరేగింపుగా పురవీధుల మీదగా మంగళ హారతులు అందుకుంటూ సాయంత్రం వరకు అయ్యప్ప మందిరము చేరుకొని. అక్కడ ఆలయంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆభరణాలను అలంకరణ చేస్తారు. అదేవిధంగా శబరిమలలో దర్శనమిచ్చే జ్యోతిని టీవీ ప్రసారం ద్వారా దర్శనము చేసుకోవాలన్నారు పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అల్పార ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని ఇట్టి ధార్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మంద జగన్నాథం చిత్రపటానికి నివాళులర్పించిన జేఏసీ నాయకులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 13:



నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యుడు మంద జగన్నాథం కు ఘనంగా నివాళులు అర్పించిన, మాదిగల హక్కుల అభివృద్ధి పార్టీల సంఘాల ఐక్యత జేఏసీ రాంగోపాల్ పేట్ డివిజన్ సీనియర్ నాయకులు ఎస్.ఆర్ మల్లేష్, మాతంగి గణేష్, బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాణిగంజ్ క్రాస్ రోడ్ విక్టోరియా గంజ్ లారీల అడ్డ ప్రధాన రహదారిపై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాల వద్ద మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. వక్తలు కే.ఎం కృష్ణ మాట్లాడుతూ... అంకితభావంతో జాతికి సమాజానికి నిస్వార్థంగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బండి శాంతికుమార్, కుర్మా లక్ష్మిపతి, కే. శంకర్, అడ్వకేట్ మల్లికార్జున్, పుల్లూరి మహేందర్, డి. వేణుగోపాల్, కుర్మ మహేందర్, బొడ్డు మహేష్ మాచర్ల ప్రభాకర్,జి. జగదీష్, పి. చంద్రశేఖర్ (బబ్బర్), స్థానికులు దర్శనం కుమార్, తాళ్లసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ప్రభుత్వ వైద్యం పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు

### రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఒకే వైద్యం – విద్యా, వైద్యం, ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ప్రభుత్వ పరంగా అందించే వైద్యం మెరుగ్గా అందించేందుకు తగిన చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.పద్మభూషణ్ డాక్టర్ ప్రసాద్ రావు సారధ్యంలో జన విజ్ఞాన వేదిక సంస్థ సోమవారం వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వైద్య అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావు గారిని పూలమాలలు శాలువా



జ్ఞాపకలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలో వైద్య సేవలను బలోపేతం కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామని జిల్లా కేంద్రానికి 502 బిడ్ల నూతన ఆసుపత్రి మంజూరు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త నరేందర్, నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి మహోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని బెస్తగేరి ఆంజనేయస్వామి వారి ఆలయంలో సోమవారం నిర్వహించిన ఆంజనేయ స్వామి మాల ధారణ చేసిన స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన స్వాములతో కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి మాలధారణ కార్యక్రమాలు మనలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో ఆగారం ప్రకాష్ క్యామరాజు బెస్త నారాయణ సీనియర్ కాంగ్రెస్ లీడర్ గంజాయి రమేష్ ఆంజనేయ స్వామి మాలధారణ గురుస్వాములు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాచాల

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారు ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ పర్వదినాన శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## క్రీడలలో స్నేహ భావం పెంపొందిస్తాయి

పెద్దవంగర నేతి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 13



క్రీడలు ఆడటం వల్ల స్నేహభావాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని పెద్దవంగర ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు.. పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామపంచాయతీ కారోబార్ బైన రవికుమార్ జ్ఞాపకార్థం తెలంగాణ యూత్ అధ్యక్షుడు నీలం సాంబయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు..

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై క్రాంతి కిరణ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడ పోటీలను ప్రారంభించారు..అనంతరం క్రీడాకారుల పరిచయం వేదిక కార్యక్రమం నిర్వహించారు క్రీడాకారులతో క్రీడ పోటీలలో పాల్గొన్నారు ఈ సమావేశంలో ప్రముఖులు గౌరవ అధ్యక్షుడు పైన నవీన్ ఉపాధ్యక్షుడు నీల సాంబయ్య ఉపాధ్యక్షుడు ముసుగు అశోక్ సభ్యులు లక్ష్మయ్య సతీష్ సోమయ్య ఈశ్వర్ పి అశోక్ వెంకన్న రాజు ముఖ్య నాయకులు వేముల వెంకన్న దుంపల సాంబయ్య అశోక్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు..